# భారత్-ప్రపంచం

## ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా

బహ్రెయిన్‌లో అకౌంటింగ్, ఫైనాన్షియల్ అండ్ ఆడిట్ నాలెడ్జ్ బేస్‌ను పటిష్టపరిచేందుకు గాను ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసిఎఐ) బహ్రెయిన్‌కు చెందిన బహ్రెయిన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ (బిఐబిఎఫ్)లు కలిసి పనిచేసేందుకు ఈ రెండు సంస్థల మధ్య అవగాహన ఒప్పందానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

- ❖ ఐసిఎఐ సభ్యులు వారి వృత్తిరీత్యా అదనపు అవకాశాలను పొందేందుకు ఈ ఒప్పందం ఒక మార్గాన్ని ఏర్పరుస్తుంది. అదే సమయంలో స్థానిక సామర్థ్యాలను పెంపొందించుకోవడంలో ఐసిఎఐ తనవంతు సహకారాన్ని అందిస్తుంది.
- ❖ సభ్యులు, విద్యార్థులు, వారి సంస్థల హితం కోసం పరస్పరం లాభదాయకమైనటువంటి సంబంధాన్ని అభివృద్ధి పరచడానికి కలిసి కృషి చేయాలన్నది దీని ధ్యేయంగా ఉంది.

**ఐసిఎఐ:**

- ❖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసిఎఐ)ను చట్టబద్ధ సంస్థగా 'ది చార్టర్డ్ అకౌంటెంట్ యాక్ట్ 1949' ద్వారా భారతదేశంలో చార్టర్డ్ అకౌంటెన్సి వృత్తిని క్రమబద్ధీకరించేందుకు ఏర్పాటు చేశారు.
- ❖ ఐసిఎఐ అనేది ప్రపంచంలోనే రెండో అతిపెద్ద వృత్తిపరమైన అకౌంటింగ్ ఫైనాన్స్ సంస్థ.
- ❖ భారతదేశంలో ఆర్థికపరమైన ఆడిట్‌కు; అకౌంటెన్సీ వృత్తికి లైసెన్సింగ్ మరియు రెగ్యులేటింగ్‌కు ఏకైక సంస్థ.
- ❖ ఆడిటింగ్ ప్రమాణాల ఏర్పాటుకు బాధ్యత వహించే ఏకైక సంస్థ.
- ❖ ఇది ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అకౌంటెంట్స్ (ఐఎఫ్ఏసి), సౌత్ ఏసియన్ ఫెడరేషన్ ఆఫ్ అకౌంటెంట్స్ (ఎస్ఎఎఫ్ఎ), కాన్ఫడరేషన్ ఆఫ్ ఆసియన్ అండ్ పసిఫిక్ అకౌంటెంట్స్ (సిఎపిఎ)లో వ్యవస్థాపక సభ్యత్వం కలిగి ఉంది.

**Key Words:**
ICAI - In telugu

## బ్రిక్స్ రీజనల్ ఏవియేషన్ పార్ట్‌నర్‌షిప్

ప్రాంతీయ విమానయాన భాగస్వామ్యం సంబంధిత సహకార అంశాలపై బ్రిక్స్ సభ్యత్వ దేశాలైన బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా, దక్షిణాఫ్రికాల మధ్య అవగాహన పూర్వక ఒప్పందానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

**ముఖ్యాంశాలు:**

- ❖ పౌర విమానయాన రంగంలో సహకారానికిగాను ఒక సంస్థాగత చట్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా బ్రిక్స్ సభ్యత్వ దేశాలు ప్రయోజనాన్ని పొందాలనేది ధ్యేయంగా ఉంది.
- ❖ కింద పేర్కొన్న రంగాలను సహకారానికి గుర్తించడమైంది.
  1. ప్రాంతీయ సర్వీసులలో ఉత్తమమైన విధానాలు-ప్రభుత్వ పాలసీలు.
  2. ప్రాంతీయ విమానాశ్రయాలు
  3. విమానాశ్రయ సంబంధిత మౌలిక సదుపాయాల నిర్వహణ గగనతల మార్గనిర్దేశక సేవలు
  4. నియంత్రణ సంస్థల మధ్య సాంకేతికపరమైన సహకారం.
  5. నూతన ఆవిష్కరణలు
  6. ప్రపంచస్థాయి కార్యకలాపాల తాలూకు సంప్రదింపులు సహా పర్యావరణ పరంగా స్థిరత్వ సాధన.
  7. క్వాలిఫికేషన్ అండ్ ట్రయినింగ్
  8. పరస్పరం నిర్ణయించిన మేరకు ఇతర రంగాలు.

**ప్రభావం:**

- ❖ భారతదేశానికి ఇతర బ్రిక్స్ సభ్యత్వ దేశాలకు మధ్య పౌర విమానయాన సంబంధాలలో ఈ ఒప్పందం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది.
- ❖ అలాగే బ్రిక్స్ సభ్యత్వ దేశాల మధ్య వ్యాపారం, పెట్టుబడి, పర్యాటకం, సాంస్కృతిక బృందాల రాకపోకలను పెంపొందించే సామర్థ్యం ఈ ఒప్పందానికి ఉంటుంది.

**Key Words:**
Brics Regional Aviation Partnership - in Telugu

# శాస్త్ర సాంకేతికాంశాలు

## భూమి పరిణామ చరిత్రలో నూతన దశ

శాస్త్రవేత్తలు భూమి భౌగోళిక చరిత్రలో నూతన దశను ఏర్పరిచి దానికి 'మేఘాలయన్' అని నామకరణం చేశారు.

- ❖ భారతదేశ రాష్ట్రమైన మేఘాలయలోని గృహాల నుండి స్టాలగ్మైట్ ద్వారా 4200 సంవత్సరాల క్రితం వాతావరణ అంశాలను నిర్వచించేందుకు దోహదపడుతుందని, ఇప్పటివరకు జరిగిన పరిణామంలో ప్రారంభదశను వివరిస్తుందనే ఉద్దేశ్యంతో ఈ పేరు పెట్టారు.

**మేఘాలయన్ యుగం ప్రారంభం**

- ❖ ఈజిప్టు నుంచి చైనా వరకు గల ప్రాచీన వ్యవసాయ నాగరికతలను నాశనం చేసిన భారీ ప్రపంచ కరువుతో మేఘాలయన్ యుగం ప్రారంభమైంది.
- ❖ ఇది పొడవైన కాల పరిధిగా పేర్కొన్న హోలోసీన్ ఎపోచ్‌లో భాగంగా ఏర్పడింది.

- మేఘాలయ నుండి వచ్చిన వాటితోసహా ఏడు ఖండాలలోని అవక్షేపాలలో వాతావరణ అంశాల రుజువులను గుర్తించారు.

**అధికారిక గుర్తింపు:**

- ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ జియాలాజికల్ సైన్సెస్ (ఐయుజిఎస్) ఈ నూతన దశను అధికారికంగా గుర్తించింది.
- మిగతా రెండు యుగాలు అయిన - మధ్య హోలోసీన్ నార్త్ గ్రెస్పియన్ యుగం, ప్రారంభ హోలోసీన్ గ్రీన్ల్యాండియన్ యుగంతో పాటుగా దీనిని గుర్తించింది.

**ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ జియోలాజికల్ సైన్సెస్:**

- భూగర్భ శాస్త్రంలో అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వేతర అంతర్జాతీయ సంస్థగా 'ఐయుజిఎస్' పనిచేస్తుంది.
- ఇది ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ (ఐసిఎస్యు)లో సైంటిఫిక్ యూనియన్ మెంబర్గా ఉంది.
- ఇంటర్నేషనల్ జియోసైన్స్ ప్రోగ్రాం (ఐజిసిపి)కోసం యునెస్కోతో సంయుక్త భాగస్వామిగా ఉంది. అంతేగాక గ్లోబల్ నెట్వర్క్ ఆఫ్ నేషనల్ జియోపార్క్స్ (జిజిఎన్)లోనూ పాల్గొంటుంది.

**Key Words:**

Earth's New phase - Meghalayan age - In telugu

# పథకాలు

## పడే భారత్ - బఢీ భారత్

విద్యార్థులలో చదివే సంస్కృతిని ప్రోత్సహించేందుకు మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ పఢే భారత్ - బఢీ భారత్' కార్యక్రమాన్ని ప్రకటించింది.

- దీనిని సమగ్ర శిక్షా పథకంలో భాగంగా ప్రారంభించారు.

**పఢీ భారత్ - బఢీ భారత్ వివరాలు:**

- ఈ కార్యక్రమం కింద ప్రభుత్వం విద్యార్థులలో చదివే స్వభావాన్ని పెంపొందించే సౌకర్యాలను కల్పించడం కోసం పాఠశాలలకు వార్షిక గ్రంథాలయ గ్రాంటును అందిస్తుంది.
- ఈ గ్రాంటును ప్రాథమిక స్థాయి నుండి సీనియర్ సెకండరీ పాఠశాలలకు రూ.5000 నుండి రూ.20000 వరకు అందజేస్తారు.

**సమగ్ర శిక్షా పథకం:**

- ప్రాథమిక స్థాయి నుండి 12వ తరగతి వరకు పాఠశాల విద్యను విస్తృతపరచడం కోసం రూపొందించిన కార్యక్రమం.
- 2018-19 కేంద్ర బడ్జెట్ సందర్భంగా ఈ పథకాన్ని ప్రకటించారు.
- ఈ పథకంలో గతంలో ఉన్న మూడు కేంద్ర ప్రభుత్వ పథకాలను విలీనం చేశారు. అవి
  1. సర్వశిక్షా అభియాన్
  2. రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్
  3. టీచర్ ఎడ్యుకేషన్

# పాలిటీ & గవర్నెన్స్

## ఆర్థిక నేరగాళ్ళ బిల్లుకు లోక్సభ ఆమోదం

భారతదేశ కోర్టుల నుండి తప్పించుకొని తిరగడం, విదేశాలకు పారిపోవటం ద్వారా చట్టపరమైన ప్రక్రియను ఉల్లంఘిస్తున్న ఆర్థిక నేరగాళ్ళను కట్టడి చేసేందుకు ఉద్దేశించిన ఆర్థిక నేరగాళ్ళ బిల్లు (ఫ్యుగిటివ్ ఎకనమిక్ అఫిండర్స్ బిల్లు)కు లోక్సభ జులై 19న ఆమోదం తెలిపింది.

**బిల్లు ముఖ్యాంశాలు:**

- ఆర్థిక నేరగాళ్ళు చేపట్టే చట్టాల ఉల్లంఘనను ఈ బిల్లు నిరోధిస్తుంది.
- భారతదేశంలో, విదేశాల్లో ఆర్థిక నేరగాళ్ళ ఆస్తులను స్వాధీనం చేసుకునే హక్కును ప్రభుత్వానికి కల్పిస్తుంది. ఆర్థిక నేరగాళ్ళకు బదులుగా బినామీలుగా ఉన్న ఆస్తులకు కూడా ఈ బిల్లు వర్తిస్తుంది.
- 'ఆర్థిక నేరగాళ్లు'కు ఈ బిల్లు నిర్వచనమిచ్చింది.
- ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి హైకోర్టులో అప్పీల్ చేసుకునే అవకాశాన్ని కూడా ఈ బిల్లు కల్పించింది.
- బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఆర్థిక నేరగాళ్ళ నుండి సంబంధిత డబ్బును జప్తు చేయడంలో సహాయపడాలని పేర్కొంది.
- ఈ బిల్లు రూ.100 కోట్ల విలువ దాటిన ఆర్థిక నేరాలకు మాత్రమే వర్తిస్తుంది.
- మనీలాండరింగ్ నిరోధక చట్టం 2002 కింద ఏర్పడిన కోర్టులకు ఒక వ్యక్తిని ఆర్థిక నేరగాడిగా ప్రకటించే అధికారాన్ని కల్పించే నిబంధనను బిల్లులో పేర్కొన్నారు.

### ఆర్థిక నేరగాళ్ళ అస్తుల జప్తు ఆర్డినెన్స్కు రాష్ట్రపతి ఆమోదం

దేశంలో ఆర్థిక నేరాలకు పాల్పడి విదేశాలకు పారిపోయే నేరగాళ్ళను అరికట్టడానికి కేంద్రం సిద్ధమైంది.

- ఇలాంటి ఆర్థిక నేరగాళ్ళ ఆస్తులను జప్తుచేసే అధికారాన్ని భారతీయ అధికారులకు కట్టబెట్టడానికి ఉద్దేశించిన పలాయనంలోని ఆర్థిక నేరగాళ్ళ అత్యవసరాదేశం-2018 జారీకి కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది.
- దీంతో విదేశాలలో తలదాచుకున్న నేరగాళ్లు తప్పనిసరిగా దేశానికి తిరిగివచ్చి ఇక్కడి కోర్టుల్లో విచారణ ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుంది.

**ఆర్డినెన్స్లోని ముఖ్యాంశాలు**

- ఏదైనా వ్యక్తిని పలాయన ఆర్థిక నేరస్థుడిగా ప్రకటించమని ప్రత్యేక కోర్టు ముందు దరఖాస్తు చేస్తారు. పలాయన ఆర్థిక నేరగాళ్లకు కోర్టు వ్యక్తిగతంగా నోటీసులు జారీ చేస్తుంది.
- ఇలాంటి వారందరి వ్యక్తిగత ఆస్తులను నేరాల ద్వారా సంపాదించిన ఆస్తులను స్వాధీనం చేసుకుని కోర్టు అనుమతితో జప్తు చేస్తారు.
- దీన్ని సవాల్ చేస్తూ సివిల్ కోర్టుల్లో కేసులు వేయడానికి వీలుండదు.
- స్వాధీనం చేసుకున్న ఆస్తుల నిర్వహణ, అమ్మకాలకు వీలుగా ప్రత్యేక అధికారి నియామకం.
- ఈ చట్టం కింద ప్రక్రియ మొదలుపెట్టేందుకు ముందే విదేశాలకు పారిపాయిన నేరగాళ్ళు తిరిగివచ్చి కోర్టు ముందు లొంగిపోతే న్యాయపరమైన ప్రక్రియను నిలిపివేస్తారు. అతను భారతీయ చట్టాల ప్రకారం ఉన్న న్యాయపరమైన సౌకర్యాలు ఉపయోగించుకోవడానికి హైకోర్టుకు అప్పీల్ చేసుకోడానికి వెసులుబాటు లభిస్తుంది.

**ప్రాముఖ్యత:**

- ఆర్థిక నేరగాళ్లు సంపాదించిన సొమ్మును జప్తుచేయడానికి వీలుగా దేశవిదేశాల్లో ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేస్తారు.

- పారిపోయిన నిందితులు తిరిగి భారత్‌కు వచ్చి ఇక్కడ న్యాయస్థానాల్లో విచారణ ఎదుర్కొనేలా నేరగాళ్ళపై ఈ వ్యవస్థలు ఒత్తిడి తీసుకువస్తాయి.
- ప్రస్తుతం భారతీయ చట్టాల్లో ఉన్న లోపాలను సరిదిద్దడానికి ఈ ఆర్డినెన్స్ తీసుకొస్తున్నారు.
- పారిపోయిన వ్యక్తులను పలాయన ఆర్థిక నేరగాళ్ళుగా ప్రకటించే అధికారం అక్రమ నగదు చెలామణి నిరోధక చట్టం – 2002 కింద ఏర్పడిన ప్రత్యేక కోర్టులకు ఉంటుంది.

**పలాయన ఆర్థిక నేరగాళ్ళు:**

- ఏదైనా నేరానికి సంబంధించిన అరెస్ట్ వారెంట్ జారీ అయినప్పటికీ తప్పించుకుని పారిపోయి విదేశాల్లో తలదాచుకొని దేశంలో కోర్టుల విచారణను ఎదుర్కోవడానికి నిరాకరిస్తున్న వ్యక్తులను పలాయన ఆర్థిక నేరగాళ్ళుగా పరిగణిస్తారు.

**Key Words:**

Fugitive Economic Offendense Bill passed by Loksabha - In Telugu

# పర్యావరణం

## గంగా వృక్షారోపణ్ అభియాన్

గంగా పరివాహకంలోని ఐదు ప్రధాన ప్రాంతాలలో 'నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా' (ఎన్ఎంసిజి) 'గంగా వృక్షారోపణ్ అభియాన్'ను ఏర్పాటు చేసింది.

- ఐదు ప్రాంతాలు: ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్.
- ఈ ప్రచార కార్యక్రమం నిర్వహణకు ఈ ఐదు రాష్ట్రాల్లోని 'రాష్ట్ర అటవీ శాఖలు' నోడల్ ఏజెన్సీలుగా పని చేస్తాయి.

**గంగా వృక్షారోపణ్ అభియాన్:**

- నమామి గంగా కార్యక్రమంలోని ఫారెస్ట్ ఇంటర్‌వెన్షన్ ఇన్ గంగా (ఎఫ్ఐజి–గంగా నదీ ప్రాంతంలో అడవుల ప్రమేయం)లో భాగంగా ప్రచారాన్ని చేపట్టారు.
- గంగానది పునరుద్ధరణలో అడవుల పెంపకం ప్రాముఖ్యతను ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.
- ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, వివిధ శాఖలు ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మలిచేందుకు 'అడాప్ట్ ఏ ప్లాంట్'ను చేపడతాయి.

**ఎన్ఎంసిజి:**

- గంగానదీ (పునరుద్ధరణ, సంరక్షణ నిర్వహణ) అధికారాల ఆదేశం 2016 కింద 2016 అక్టోబర్‌లో ఏర్పాటైన నేషనల్ గంగా కౌన్సిల్ యొక్క అమలు విభాగం నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా (ఎన్ఎంసిజి)ని ఏర్పాటు చేశారు.
- ఈ ఆదేశం నేషనల్ గంగా రివర్ బేసిన్ అథారిటీని రద్దు చేసింది.
- జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో గంగానది పునరుద్ధరణ సంరక్షణ కోసం ఈ ఆదేశం ఐదు అంచెల నిర్మాణాన్ని ప్రతిపాదించింది. అవి
    1) ప్రధానమంత్రి నేతృత్వంలోని నేషనల్ గంగా కౌన్సిల్
    2) జలవనరులు, నదీ అభివృద్ధి గంగా పునరుద్ధరణ మంత్రిత్వ శాఖ నేతృత్వంలోని ఎంపవర్డ్ టాస్క్‌ఫోర్స్ (ఇటిఎఫ్)
    3) నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా (ఎన్ఎంసిజి)
    4) స్టేట్ గంగా కమిటీస్ (రాష్ట్ర స్థాయిలో గంగా కమిటీలు)
    5) గంగా నదీ దాని ఉపనదులు ప్రవహించే ప్రాంతాలలోని ప్రత్యేకించిన జిల్లాలో డిస్ట్రిక్ట్ గంగా కమిటీలు.

**Key Words:**

Ganga Vriksharopan Abhiyan - in Telugu

# సామాజికాంశాలు

## రాణి-కి-వావ్

భారతీయ రిజర్వు బ్యాంక్ త్వరలో కొత్త రూ.100 నోటును ముద్రించి చెలామణిలోకి తీసుకురానుంది.

- భారతదేశ అత్యున్నత సంస్కృతి–వారసత్వాన్ని ప్రతిబింబించే విధంగా, 11వ శతాబ్ది అద్భుత శిల్పానికి నిదర్శనమైన 'రాణి–కి–వావ్'ను ఈ నోటుపై ముద్రించింది.

**రాణి–కి–వావ్:**

- గుజరాత్‌లోని పఠాన్‌లో ఉంది.
- 900 ఏళ్ళ వయసు కలిగిన ఈ నిర్మాణం అతిపెద్ద పర్యాటక ప్రాంతం. యునెస్కో వారసత్వ ప్రదేశం
- 2016లో భారతదేశంలో స్వచ్ఛమైన ఐకానిక్ ప్రదేశాలలో అత్యుత్తమైనదిగా అవార్డు పొందింది.
- ఇది సరస్వతి నదీ వెంబడి నిర్మితమై ఉంది.
- దీనిని సోలంకి వంశానికి చెందిన ఉదయమతి రాణి 11వ శతాబ్దంలో తన రోగగ్రస్త భర్త అయిన భీమదేవుడు–1 జ్ఞాపకార్థం నిర్మించింది.
- మరు–గుర్జర శిల్ప శైలిలో రాణి–కి–వావ్‌ను నిర్మించారు.
- బుద్ధునితో కూడిన దశావతరాలు ఉంటాయి.
- 2014 జూన్ 22న యునెస్కో వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందింది.

**Key Words:**

Rani-ki-Vav - In telugu